RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 56 పేజీలు - 08 శుక్రవారం 23 జనవరి 2026

## గోద్రేజ్ చైర్మన్‌తో తెలంగాణ మంత్రుల భేటీ

**ఫ్యూచర్ సిటీలో హౌసింగ్ ప్రాజెక్టులపై చర్చ**

**హైదరాబాద్ సందర్శించాలని కోరినా శ్రీధర్ బాబు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 22::** ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి గోద్రేజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రేజ్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం, హైదరాబాద్‌లో ఉన్న గోద్రేజ్ క్రీమ్‌లైన్ డెయిరీ ప్లాంట్‌ను రూ.150 కోట్ల పెట్టుబడితో విస్తరించే అవకాశాలపై చర్చించారు. భారత్ ఫ్యూచర్ సిటీ నివాస ప్రాంతంలో భారీ గృహ నిర్మాణాల ప్రాజెక్టులు చేపట్టే అంశంపై మాట్లాడారు. ఫ్యూచర్ సిటీలో మౌళిక వసతులు ముఖ్యంగా స్కూళు ,, ఆసుపత్రులు, కమ్యూనిటీ సౌకర్యాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వానికీ, సంస్థకూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ ప్రతినిధులు పేర్కొన్నారు. నాదిర్ గోద్రేజ్‌ను హైదరాబాద్‌కు రావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.



## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

**- అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం**

**- ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధినూత కౌంటర్**

**తొలి అక్షరం/మాస్కో,జనవరి 22:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా మిగతా2లో...

## ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సీఎం రేవంత్ భేటీ

**తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను వివరించిన సిఎం**

**3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ రోడ్‌మ్యాప్‌పై వివరణ**

**హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహణకు విజ్ఞప్తి**



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 22:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంఎండీ జెరెమి జ్గన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గంన్స్, అ4ఎఖీ నెట్‌వర్క్ మిగతా2లో...



## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృతభారత్

**నేడు కేరళలో జెండా ఊపనున్న ప్రధాని మోడీ**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 22:** తెలుగు రాష్ట్ర రైల్వే ప్రయాణికులకు శుభవార్త. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ఈ అమృత్ భారత్ రైలు నడవబోతోంది. 23న శుక్రవారం కేరళ మిగతా2లో...

## గవర్నర్ గెహ్లాట్ ఓ కీలుబొమ్మ: కర్నాటక సీఎం సిద్ధరామయ్య

**తొలి అక్షరం/బెంగుళూరు:జనవరి 22:** కర్నాటక అసెంబ్లీలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. గవర్నర్ థావర్‌చాంద్ గెహ్లాట్ కేవలం రెండు లైన్ల ప్రసంగాన్ని మాత్రమే చదివి వినిపించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై విమర్శలు చేసింది. కేవలం మిగతా2లో...



## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

**● బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది ● డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క హామీ**

**తొలి అక్షరం/కొమురం భీం,జనవరి 22:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ది దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంద్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు.

మిగతా2లో...





## నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**- లారీని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు**

**- బస్సు, లారీ డ్రైవర్ సహా క్లీనర్ మృతి**

**తొలి అక్షరం/నంద్యాల, 22:** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరు నుంచి హైద్రాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టైర్ పంక్చర్ అయి అదుపుతప్పి రోడ్డు డివైడర్ దాటి అవతలివైపు వస్తున్న మిగతా2లో...

## వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా ఆందోళన

**పార్లమెంట్ వేదికగా పోరాడుతాం: రాహుల్**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,వజనవరి 22 :** ఎంజీఎన్‌ఆర్ఈజీఏ స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ బిల్లు 'వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా పేద ప్రజలంతా ఏకం కావాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు.

మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం


**● బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు సిట్ నోటీసులు ● నేడు 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం**



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 22 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. మిగతా2లో...

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

**● ఆస్ట్రేలియా తరహాలో కట్టడికి యత్నం ● సిఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ**



**తొలి అక్షరం/దావోస్,జనవరి 22:** ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించిందని, ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం' అని లోకేశ్ వెల్లడించారు. దావోస్ పర్యటనలోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రెండు రాష్ట్రాల్లోని విద్యా

మిగతా2లో...

## ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు

**● 25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్**

**● తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం ● ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ది ● బోనస్‌తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు ● వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజమాబాద్,నల్లగొండ జిల్లాలు ● పౌర సరఫరాల ,నీటిపారుదల, వ్యవసాయ శాఖల విజయమన్న -మంత్రి ఉత్తమ్**



2లో

# ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సిఎ రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలతో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలను చర్చించారు. ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో-అప్ సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. జనవరిలో జరిగే దావోస్ లో జరిగే సదస్సులోని చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలో అప్ సమావేశం ఉపయోగ పడుతుందన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఫాలో అప్ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక రంగంలో ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రభుత్వ విధానాలను ప్రపంచానికి చూపించాలనే ఆలోచనను పంచుకున్నారు. అందుకే హైదరాబాద్‌లో ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ.. సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని,సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్, లక్ష్యాలను సీఎం వివరించారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు వివిధ కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమిజ్గ్గ÷న్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని అభిప్రాయపడ్డారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవెలప్మెంట్, స్పోర్ట్స్కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన తెలంగాణ సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ భారత్లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ అదేనని గుర్తు చేశారు.

# ధాన్యం దిగుబడితో పాటు..కొనుగోలులోనూ రికార్డు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 22:** తెలంగాణా ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాలికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖా,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్య్రం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు.

దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020-21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు పక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ కు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేం దుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు గాను రైతులను ప్రోత్సహి ంచేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాదుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

## గ్రూప్-1పై తీర్పు వాయిదా

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 22:** గ్రూప్-1 పై గురువారం తెలంగా హైకోర్టు తీర్పు వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ వెల్లడించింది. గ్రూప్-1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్-1 అధికారుల భవితవ్యం తేలనున్నది. టీజీపీఎస్సీ 2024 లో గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలో అవకతవకలు జరిగాయని హైకోర్టును ఆశ్రయించారు సెలెక్ట్ కాని అభ్యర్థులు. విచారణ అనంతరం సెలెక్షన్ లిస్టును రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది హైకోర్టు డివిజన్ బెంచ్. గత నెల 30 న పూర్తి వాదనలు విన్న హైకోర్టు డివిజన్ బెంచ్.. ఇవాళ నిర్ణయం వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది.

# సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

**నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ**

**ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 22 :** తెలంగాణ లో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్-సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకు ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు (గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ. 47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.



# గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమావేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశంపై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెదిరించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని పుతిన్ చెప్పారు. 1917లో డెన్మార్క్.. వర్జిన్ దీవులను అమెరికాకు విక్రయించింది. 1867లో రష్యా.. అలస్కాను యూఎస్‌కు 7.2 మిలియన్ డాలర్లరకు అమ్మిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పుతిన్. గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి ట్రంప్ ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'పై కూడా పుతిన్ స్పందించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందిన పత్రాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ శాంతి భద్రత కోసం చేసే ప్రయత్నాలకు రష్యా ఎప్పుడూ మద్దతిస్తుందన్నారు. గాజా శాంతి ప్రణాళికకు 1 బిలియన్ డాలర్ల సొమ్ము విరాళంగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా పుతిన్ ప్రకటించారు.

# తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృతభారత్

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధానమంత్రి మోదీ ప్రారంభించను న్నారు. తిరువనంతపురం- చర్లపల్లి మధ్య ఈ అమృత భారత్ రైలు నడవనుంది. అప్పటికే చర్లపల్లి-ముజఫర్ పూర్ (బీహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. తిరువనం తపురం-చర్లపల్లి మధ్య నడిచే ఈ రైలు తెలంగాణకు కేటాయించిన రెండో అమృత్ భారత్ రైలు. ఈ రైలు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలుదేరి.. మరుసటి రోజు (బుధవారం) మధ్యాహ్నం 2.45కు తిరువనంతపురం చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరిగి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి, తర్వాతి రోజు రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. రైలు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆధునిక పద్ధతుల్లో, స్వదేశీ సాంకేతికతతో డిజైన్ చేశారు. వివిధ సౌకర్యాలను అందించే ఈ రైళ్లు అందుబాటు ధరల్లోనే ప్రయాణికులకు సేవలు అందించబోతున్నాయి.

# గవర్నర్ గెహ్లాట్ ఓ కీలుబొమ్మ: కర్నాటక సీఎం సిద్ధరామయ్య

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభ పంక్తులు మాత్రమే చదవి గెహ్లాట్ తన ప్రసంగాన్ని ముగించేశారు. ఆర్థికంగా, సామాజిక అభివృద్ధి పరిచేందుకు తన రాష్ట్రం కట్టుబడి ఉందని, జై హింద్.. జై కర్నాటక అని ఆయన హిందీలో ప్రసంగాన్ని చదివి వినిపించారు. గవర్నర్ థావర్‌చాంద్ తన ప్రసంగాన్ని అర్ధాంతరంగా ముగించడంతో కాంగ్రెస్ సభ్యులు విస్మయం వ్యక్తం చేశారు.షేమ్ షేమ్ అని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు. రాజ్యాంగాన్ని గవర్నర్ గెహ్లాట్ ఉల్లంఘించారని సీఎం సిద్ధరామయ్య అన్నారు. ప్రభుత్వం రాసిచ్చిన పూర్తి ప్రసంగాన్ని ఆయన చదవలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి కీలుబొమ్మగా గవర్నర్ గెహ్లాట్ మారినట్లు పేర్కొన్నారు. గవర్నర్ ప్రవర్తన పట్ల సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు సీఎం సిద్ధరామయ్య తెలిపారు. కర్నాటక సర్కారు రూపొందించిన ప్రసంగంలోని 11 పేరాలపై గవర్నర్ థావర్‌చాంద్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

# నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

లారీని ఢీకొట్టింది. సిరువెళ్ల మెట్ట పై ట్రావెల్స్ బస్సు, లారీ దగ్ధం అయ్యాయి. బస్సు, లారీ మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయాయి. బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్ మంటల్లో మృతి చెందగా బస్సు ఢీకొని లారీ క్లీనర్ మృతి చెందాడు. పలువురికి గాయాలు అయ్యాయి. మంటలు చెలరేగిన వెంటనే అటుగా వెళ్తున్న వాహనదారులు అద్దాలు పగలగొట్టడంతో బయటికి వచ్చారు బస్సులోని ప్రయాణీకులు. పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పివేశారు. సిరువెళ్ల బస్, లారీ దగ్ధం ఘటనలో శ్రీవాణి ఆటో మొబైల్స్ కంటైనర్ లారీలో బైక్ లు రవాణా చేస్తూ దగ్ధం అయ్యింది. ప్రమాద సమయంలో బస్సులో 36 మంది ప్రయాణీకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మొత్తం ప్రయాణీకులు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. బస్సు డ్రైవర్ ఓబులేసు అలియాస్ భాస్కర్, (50) సజీవ దహనం అయ్యారు. కడప నివాసిగా గుర్తించారు. మృతిచెందిన లారీ డ్రైవర్, క్లీనర్ లను ఇంకా గుర్తించలేదు. నంద్యాల జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న ఆరుగురు సిరువెళ్ల బస్సు దగ్ధం బాధితులు.. ఇద్దరికి తీవ్రగాయాలు, నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. నంద్యాల ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎస్పీ సునీల్ షెరాన్.. బాధితుల నుంచి ప్రమాదంపై వివరాలు తెలుసుకున్నారు. బస్సు దగ్ధం ఘటనలో గాయపడిన వారు హైద్రాబాద్ వాసులున్నారు.. చికిత్స పొందుతున్న శ్రీనివాసరెడ్డి, హరీష్, సునీత, గాయపడిన మరో ముగ్గురిని పోలీసులు హైద్రాబాద్ కు పంపించారు. సిరువెళ్ల బస్సు దగ్ధమైన ఘటన లో ప్రయాణీకుల ప్రాణాలు కాపాడటంలో కీలకంగా వ్యవహరించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్. క్లీనర్ అప్రమత్తం కాకుంటే ప్రయాణీకుల ప్రాణాలు గాల్లో కలిసేవని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్ కు ప్రయాణీకులు కృతజ్ఞతలు తెలిపారు. క్లీనర్ ను అభినందించిన పోలీసులు. ప్రయాణీకులను కాపాడిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్ సురేంద్ర సకాలంలో స్పందించడంతో ముప్పు తప్పింది.

# వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకుని ఎంజీఎన్ఆర్ఈజీఏను పునరుద్ధరించేంత వరకూ తాము పోరాడతామని చెప్పారు. దీనిపై పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లోనూ పోరాటం సాగిస్తామని తెలిపారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ఉద్దేశం, గతంలో తీసుకువచ్చిన 'మూడు నల్ల వ్యవసాయ చట్టాల' ఉద్దేశం ఒకటేనని విమర్శించారు. జవహర్ భవన్‌లో గురువారం నాడు జరిగిన నేషనల్ ఎంజీఎన్ఆర్ఈజీఏ కార్మికుల సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. రాజుల పాలనలా ఇండియాను మార్చాలని బీజేపీ అనుకుంటోందన్నారు. పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజీఎన్ఆర్ఈజీఏ కల్పిస్తే, ఆ ఉద్దేశాన్ని దెబ్బతీయడమే బీజేపీ, మోదీ కోరిక అని తప్పుబట్టారు. కొద్దికాలం క్రితం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వాళ్లు తెచ్చారని, అంతా కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాటం జరిపామని, రైతులు దాన్ని అడ్డుకున్నారని గుర్తు చేసారు. దాంతో ఆ నల్ల చట్టాలను కేంద్రం రద్దు చేసిందన్నారు. కేంద్రాన్ని అడ్డుకునేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలబడినప్పుడే కేంద్రం వెనక్కి తగ్గుతుందన్నారు. ఈ సదస్సులో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

(మొదటి పేజీ తరువాయి)

సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు.

# ధర్మ రక్షణ సభకు సంపూర్ణ మద్దతు



**తొలి అక్షరం/మేడిపల్లి/ జనవరి22:** బంగ్లాదేశ్ రోహింగ్యా ముస్లిం చొరబాటు దారులను అరెస్టు చేసి తిప్పి పంపాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న చలో బాలాపూర్ కార్యక్రమంకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నమని హిందూ న్యాయవాదుల జేఏసీ నాయకుడు నరేష్ కుమార్ నర్సింగోజు తెలిపారు..మేడిపల్లిలోని ఉప్పల్ కోర్టు ప్రాంగణంలో హిందూ న్యాయవాది నర్సింగోజు నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రోహింగ్యాల ప్రవేశం దేశ భద్రతకు, స్థానిక ప్రజల ఉపాధికి, సామాజిక శాంతిభద్రతలకు ముప్పుగా మారుతుందన్నారు. అక్రమంగా ప్రవేశించిన వారిని గుర్తించివెంటనే దేశం నుంచి పంపించాలనీ,సరిహద్దు భద్రతను మరింత కఠినతరం చేయాలనీడిమాండ్ చేశారు. ఇప్పటికే భాగ్యనగరంలో (హైదరాబాద్‌లో) అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశ్ రోహింగ్యాలను గుర్తించి, వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో న్యాయవాదులు శ్రీకాంతు, కిరణ్ గౌడ్, ఆలే నరేంద్ర, వెంకట్ రెడ్డి,వెంకటరాములు,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

- 25న హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభ జయప్రదం చేయండి
- జిల్లా ఉపాధ్యక్షురాలు జంపాల అండాలు



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 22:** హైదరాబాద్ లో ఈ నెల 25న జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభల సందర్భంగా జరిగే గొప్ప బహిరంగ సభకు మహిళలందరూ గ్రామ గ్రామాన కదలి రావాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు జంపాల అండాలు పిలుపునిచ్చారు. మునిపంపుల గ్రామంలో ఐద్వా గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహాసభల జయప్రదం కోరుతూ ప్రచారంలో భాగంగా రంగురంగుల బెలూన్స్ ఎగరేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే బలమైన మహిళా హక్కుల సారథి 5వ జాతీయ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక కానున్నదని, ఈ జాతీయ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు అవలంబించే మహిళా వ్యతిరేక విధానాలను చర్చించి కార్యాచరణ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళలపై ప్రతినిత్యం అత్యాచారాలు అసమానతలు కొనసాగుతున్నవని. స్త్రీ ని వ్యాపార వస్తువుగా మార్చి పెట్టుబడి వర్గాలు లాబాలు గడిస్తున్నాయని అన్నారు. అవనిలో సగం అన్నింటిలో సగం అంటూ ప్రచారాలకు మాత్రమే తప్ప మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వాలు చొరవ చూపడం లేదన్నారు.మహిళల హక్కుల రక్షణ కోసం ఐద్వా చేసే పోరాటాల్లో మహిళలు కదిలి రావాలని 25న జరిగే బారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా శాఖ కార్యదర్శి జోగుల ధనలక్ష్మి, ఐద్వా గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు యాదాసు శారద, తాళ్లపల్లి హేమలత,గ్రామ నాయకులు నోముల మంగమ్మ, మౌనిక, బొడ్డుపల్లి సంధ్య,ఆకుల ముత్తమ్మ, జంపాల పద్మమ్మ, పులిపలుపుల జయమ్మ,కూనూరు అంజమ్మ, బోనగిరి మౌనిక,గంప పద్మ, గంప యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల యూత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కట్కూరి సుమన్





**తొలి అక్షరం/చిట్యాల జనవరి 22:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని చిట్యాల గ్రామంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ ల ఆదేశం మేరకు చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో చిట్యాల యూత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.చిట్యాల గ్రామ కమిటీ అధ్యక్షులుగా కట్కూరి సుమన్,ఉపాధ్యక్షులుగా గడ్డం సాయి నితిన్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్దవెన శ్రీధర్,ప్రధాన కార్యదర్శిగా కేతిరి అశోక్,కోశాధికారిగా కట్కూరి రాజు,ప్రచార కార్యదర్శి గా ఇర్ల రాజు,సహాయ కార్యదర్శి లుగా పుల్ల శ్రీకాంత్,సాద విజయ్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా కట్కూరి నవీన్,కార్యవర్గ సభ్యులు గా శ్రీనాథ్,రాజుకుమార్,రమణ,సాయి,రాం చరణ్,నాగేంద్ర బాబు,అరవింద్, నరేష్,పవన్,గణేష్, అజయ్,సురేందర్, పైడి,ప్రతాప్,సాగర్,లచ్చి,సతీష్ లను ఎన్నుకున్నారు.అనంతరం చిట్యాల మండలం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లకొండ కుమార్ మాట్లాడుతూ...కార్యకర్తలే పునాదిరాళ్లని సంస్థగతంగా పార్టీని కాపాడి నిస్వార్థంగా పార్టీ కొరకు ఎంతో కష్టపడి ప్రజా ప్రతినిధులను గెలిపించుటలో ముఖ్య భూమిక పోషిస్తారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లి పార్టీ పటిష్టతను పెంపొందించి ఔనత్యాన్ని కాపాడుతారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య బీసీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ చిట్యాల మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ టౌన్ ఉపాధ్యక్షులు యువజన కాంగ్రెస్ మండల నాయకులు ఎల్లగొండ చిరంజీవి సరిగమల సదయ్య చల్లగరిగ యూత్ అధ్యక్షులు కట్ల మహేష్ చిట్యాల మండల యువజన గుండ దినేష్ జంగ శ్రీధర్ మాటూరి లవన్ అజయ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల నిర్లక్ష్య ధోరణి

- నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్ పనితీరు
- లాభాలను చూసుకుంటున్నారు కానీ ప్రజా క్షేమాన్ని మాత్రం గాలికి వదిలేస్తున్నారు
- చీమలు పెట్టిన పుట్టలు పాముల పాలు ప్రజల సొమ్ము రాజుల పాలు
- పర్సంటేజ్ మత్తులో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నటువంటి కాంట్రాక్టర్ల లైసెన్సును కూడా రద్దు చేయాలి



**తొలి అక్షరం/ఏన్కూర్ జనవరి 23:** మేడేపల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్నటువంటి బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్ పనితీరు సైడ్ వాల్ కు పక్కన పెద్దపెద్ద గోతులు ఉండడంవల్లకాలనీ నాచారం గ్రామానికి చెందిన వ్యక్తిబొల్లి. కృష్ణయ్య పిల్లర్ గోతి లో పడి ప్రాణాపాయ స్థితి నుండి ఇప్పుడిప్పుడే కోలు కుంటున్నారు కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి కారణంగా పనులు సకాలంలో పూర్తి కాకపోవడం భద్రత ప్రమాణాలను విస్మరించడం మరియు ప్రజలకు ఇబ్బందులు కలగడం వంటి సమస్యలు తరచూ తలెత్తుతున్నాయి రోడ్డు నిర్మాణాలు బ్రిడ్జి నిర్మాణాలు పనులలో కాంట్రాక్టర్లు అధికారులు పర్యవేక్షణ లోపంతో కాలయాపన చేస్తూ ప్రాజెక్టులను అస్తవ్యస్తంగా వదిలేస్తున్నారు భద్రత లోపాలు పాటించకపోవడం నిర్మాణ స్థలాల్లో మట్టి కుప్పలు గుంతలను అలాగే వదిలేయడం హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం కార్మికుల భద్రతను విస్మరించడం దుమ్ము ధూళితో ప్రజలు ఇబ్బంది పడటం ఈ నిర్లక్ష్యం వల్ల నిధులు వృధా అవ్వడమే కాకుండా ప్రజల ప్రాణాలకు మరి ఆస్తులకు ప్రమాదం పొంచి ఉంది అధికారుల మౌనం కాంట్రాక్టర్ల తీరుపై అధికారులు పట్టించుకోకపోవడం కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు దారితీస్తుంది ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఇటువంటి నిర్లక్ష్యపు కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుని కాంట్రాక్టర్ లైసెన్సులు కూడా రద్దు చేయాలి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుకుంటున్నారు

# పంచాయతీరాజ్ కమిషనర్ శృతి ఓఝాకు వినతి పత్రం



మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి అని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ శృతి ఓఝా ఐఏఎస్ ను కలిసిన తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా పంచాయతీ సెక్రటరీలకు జీవో ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం నుండి277 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం నుంచి 2500 కోట్ల రూపాయలు వస్తున్నాయని పత్రికల ద్వారా వార్తలు వస్తున్నాయి.మాజీ సర్పంచులు 2019 నుంచి2024 వరకు గ్రామాలలో వడ్డీలకు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు కొంతమంది మాజీ సర్పంచుల ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.మా పదవీకాలం అయిపోయి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తయితున్నది తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి కావున మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా తక్షణమే మాకు న్యాయంగా రావలసిన పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని కోరుచున్నాము అన్నారు

# పట్టుదల ముందు పేదరికం ఓడింది...

**నిరుపేద కుటుంబం నుంచి ఎక్సైజ్ ఎస్ఐగా వినయ్ గ్రామానికే ఆదర్శం**





**తొలి అక్షరం/ఏన్కూర్ జనవరి 23:** పట్టుదలతో చదివితే పేదరికాన్ని ఓడించొచ్చని నిరూపించాడు ఓ యువకుడు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామానికి చెందిన మొగునూరి లక్ష్మీనారాయణ సైదమ్మ దంపతుల కుమారుడు వినయ్ బుధవారం కొత్తగూడెంలో ఎక్సైజ్ శాఖ సబ్ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నిరుపేద మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన వినయ్, చిన్ననాటి నుంచే కష్టపడి చదువుతూ పట్టుదలతో ముందుకు సాగి, తక్కువ వయసులోనే ఎక్సైజ్ ఎస్ఐ స్థాయికి చేరుకోవడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన గ్రూప్2 పరీక్షల ద్వారా వినయ్ ఎక్సైజ్ శాఖ సబ్ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణ, అపారమైన సహనంతో ఈ విజయాన్ని సాధించిన ఆయన గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వినయ్ సాధించిన ఈ ఘనత పేద కుటుంబాల నుంచి కూడా ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చనే నమ్మకాన్ని యువతలో కలిగిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వినయ్‌కు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# విద్యార్థి దశలోనే రోడ్డు భద్రత పై అవగాహన



**తొలి అక్షరం/మేడిపల్లి/జనవరి22:** విద్యార్థులకు పాఠశాల దశలోనే రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అప్పుడే భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలకు తావు లేకుండా ఉంటుందని మేడిపల్లి మండలం పీర్జాదిగూడ ఆర్యభట్ట పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మలారెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆర్యభట్ట గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పీర్జాదిగూడ బ్రాంచులో ఉప్పల్ ఆర్టీవో అధికారుల సహకారంతో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు రోడ్డు భద్రత గురించి, ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన పలు రకాల చిత్రాలను గీశారు. మంచి సందేశంతో గీసిన చిత్రాలను రూపొందించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# చెత్త నిర్వాహణపై అవగాహన పెరగాలి

**- బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ**



**తొలి అక్షరం/మేడిపల్లి/ జనవరి22:** ఇంట్లో పేరుకుపోయే చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేయడం, చెత్త నిర్వాహణ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాలని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం లో భాగముగా గురువారం మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తడి, పొడి మరియు హానికర చెత్త వ్యర్థాల వర్గీకరణ,మరియు తడి చెత్తను అదే ప్రదేశంలో ఎరువుగా మార్చే ప్రక్రియపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శైలజ చెత్త సేకరణ చెత్త నిర్వాహణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు

# మండల కేంద్రానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**- నెక్కొండ తాసిల్దార్ వేముల రాజకుమార్**

**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కుల కార్యక్రమం 23/ 1/2026 రోజున ఉదయం 11 గంటలకు మాదన్నపేట రోడ్డు సిటిజెన్ క్లబ్ నర్సంపేటలో నర్సంపేట అభివృద్ధి ప్రదాత శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా నెక్కొండ మండలం యొక్క 63 కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని పత్రిక ముఖంగా నెక్కొండ మండల తాసిల్దార్ వేముల రాజకుమార్ తెలియజేయడం జరిగింది. నర్సంపేట నియోజకవర్గం లోని 305 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరుగుతుంది.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం.నర్సంపేట నియోజకవర్గం.



## మత్తును వీడండి పుస్తకాలు పట్టండి



తొలి అక్షరం/మేడిపల్లి/జనవరి22: అనేకమంది యువకులు విద్యార్థి దశలోనే డ్రగ్స్ మహమ్మారికి బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది సమాజానికి ఏమాత్రం మంచిది కాదని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. గురువారం రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ లైఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 22న ఆదివారం నారపల్లిలోని భాగ్యనగర్ నందనవనం పార్కులో 16కే, 10కే, 5కే, 3కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. అన్నింటికన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, సీఎం రేవంత్ రెడ్డి సహితం డ్రగ్ మహమ్మారిని నిర్మూలించేందుకు చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శాంతివనం రన్నర్స్ నిర్వాహకులు డాక్టర్ కట్ట శేఖర్, మహేందర్ రెడ్డి, సోమశేఖర్, నర్సింహానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా బిఆర్ఎస్ నాయకులు



తొలి అక్షరం :వలిగొండ, జనవరి, 22: వలిగొండ మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ నేతలు తమ తమ డిమాండ్ల కోసం రిలే నిరాహార దీక్షలకు, సంఘీభావంగా, బి ఆర్ ఎస్ నాయకులు పట్టణ అధ్యక్షులు జానీ ఎండి అప్రోచ్, పబ్బు స్వామి గౌడ్, శాంతి కుమార్, తదితరులు వివిధ నాయకులు పాల్గొని, వారి డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా నెరవేర్చాలని సభ ముఖంగా మాట్లాడారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానలో జాతీయ జెండా దిమ్మె ఏర్పాటు.. సర్పంచ్ చొరవపై హర్షం




తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి:22: మాడుగులపల్లి మండల పరిధిలోని కన్నెకల్ గ్రామపంచాయతీ పల్లె దవాఖాన ఆవరణలో స్థానిక సర్పంచ్ సర్నాల నాగరాజు జాతీయ జెండా దిమ్మెను ఏర్పాటు చేశారు. ఇటీవల గ్రామంలో ఉన్నటువంటి పల్లె దవాఖాను సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా పల్లె దవాఖాన ఆవరణలో జాతీయ జెండా దిమ్మె లేకపోవడం గమనించి వెంటనే జాతీయ గౌరవం తన బాధ్యతగా భావించి గురువారం తాను దగ్గర ఉండి సుతారి మేస్త్రి సహకారంతో జాతీయ దిమ్మెను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంస్థలన్నింటిలో జాతీయ చిహ్నాల గౌరవం తప్పనిసరిగా పాటించాలని తన అభిప్రాయాన్ని తెలియజేశారు. గతంలో ఎన్నడూ ఇలాంటి అభివృద్ధి పనులపై దృష్టి ఎవరు సారించలే, ఇప్పుడు ప్రజలకు ఉపయోగకరమైన పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయం. జాతీయ పండుగలను సముచితంగా నిర్వహించుకునేలా పల్లె దవాఖాన ఆవరణలో ఈ దిమ్మెను నిర్మించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పగిడిమర్రి హరి, కొండేటి నవీన్, కొండేటి చిన్న లింగయ్య, కొండేటి మల్లేష్ పాల్గొన్నారు.

## కెయులో జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర పై ఉపన్యాస పోటీలు

● కెయు స్టూడెంట్ యూత్ ఆఫీసర్ డాక్టర్ బి.నిరంజన్



భారత జాతీయ ఉద్యమ వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని జనవరి 23న కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర పై ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్ యూత్ ఆఫీసర్ డాక్టర్ బి.నిరంజన్ తెలిపారు.కాకతీయ యూనివర్సిటీలో రాజనీతి శాస్త్ర విభాగం మరియు కేయూ ఆఫీస్ ఆఫ్ స్టూడెంట్స్ డీన్ సంయుక్త సమావేశం రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన అల్యూమిని హాల్ లో జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ బి. నిరంజన్ మాట్లాడుతూ నాటి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడిన జాతీయోద్యమ వీరులలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒకరని గుర్తు చేశారు.ప్రజల కోసం,దేశం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన ప్రాణ త్యాగం భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని వారు తెలిపారు.అలాంటి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జనవరి 23న కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర సమగ్రంగా నేటితరం విద్యార్థులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించడానికి యూనివర్సిటీ విద్యార్థులకు మొదటి సారిగా ఉపన్యాస పోటీలను పరాక్రమ దివాస్ లో భాగంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.దీనికోసం యూనివర్సిటీ విద్యార్థులందరూ సుభాష్ చంద్రబోస్ జన్మదినం పురస్కరించుకొని వారి జీవిత చరిత్ర మొత్తం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసుకుని పోటీకి సిద్ధంగా ఉండాలని,ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి,రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం గార్లచే సర్టిఫికెట్,మెమెంటో అందచేస్తారని అనంతరం సన్మానం కూడా ఉంటుందనితెలియజేశారు. ఈ ఉపన్యాస పోటీలలో యూనివర్సిటీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాజనీతి శాస్త్ర అధ్యాపక బృందం డాక్టర్ గడ్డం కృష్ణయ్య బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ,డాక్టర్ వాడపల్లి నాగరాజు పాల్గొన్నారు.ఈ ఉపన్యాస పోటీ కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేయడానికి రాజనీతి శాస్త్ర విద్యార్థులచే కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ కోఆర్డినేటర్ గా రాజనీతి శాస్త్ర విభాగం రీసెర్చ్ స్కాలర్ రుబీనా,కన్వీనర్లుగా జి.టీనా,బి.దేవేందర్,కో-కన్వీనర్లుగా వై.కావ్య,కె. సాయికృష్ణ,ఎమ్.డి. సామ్రిన ఖాన్,ఎన్. శ్రీరంజన, వి. రాజ్యలక్ష్మి,కె. వివేక్,మెంబర్స్ గా శ్రీచందన,అనూష,అన్వేష్,మేరీ సుగంధ లు ఎన్నికయ్యారు.

## తెలంగాణ ప్రభుత్వం గురుకుల ప్రవేశాల దరఖాస్తులకు గడువు పెంపు



జనవరి(ఈ నెల) 25 వరకు దరఖాస్తులకు అవకాశం ఉందని తెలంగాణ సాంఘిక సంక్షేమ (బాలుర)గురుకుల పాఠశాల/ కళాశాల మడికొండ ప్రిన్సిపాల్ బత్తుల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,జనరల్ గురుకుల పాఠశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9 తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తులను జనవరి 25వ తేదీ వరకు పొడిగింపు. తల్లిదండ్రుల కోరిక మేరకు దరఖాస్తు గడువును ఈనెల 25వ తేదీ వరకు పొడిగించామని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఐదవ తరగతి బ్యాక్ లాగ్ వేకెన్సీలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూలు బాలుర బాలికలు.జగద్గిరిగుట్ట సైనిక్ స్కూల్ బాలికలు.రుక్మాపూర్ సైనిక్ స్కూల్ బాలురలో ప్రవేశాలు రాష్ట్రస్థాయి మెరిట్ ఆధారంగా పరిగణలోకి తీసుకుంటామనీ పేర్కొన్నారు.ప్రవేశ పరీక్ష 22.02 26 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించబడుతుందని అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు 25.01.2026 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ముఖ్యంగా హనుమకొండ జిల్లాలలోని అర్హత కలిగిన విద్యార్థులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ బత్తుల కుమారస్వామి పేర్కొన్నారు.

## చేనేత రుణమాఫీ మరియు సమస్యలపై రిలే నిరాహార దీక్షలు..

● వలిగొండ మండల పద్మశాలి సంఘం.....



తొలి అక్షరం:వలిగొండ, జనవరి, 22: మార్కండేయ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి మరియు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షను చేపట్టారు మా యొక్క డిమాండ్1. చేనేత రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి 2 నేతన్న పొదుపు పథకాన్ని నిధులు వెంటనే విడుదల చేయాలి 3. నేతన్న భరోసా కి నిధులు వెంటనే విడుదల చేయాలి 4. నేతన్న వర్క్ షెడ్లకు స్థలాలను వెంటనే ఏర్పాటుచేయాలి 5. నేతన్న అభివృద్ధి కొరకు ప్రభుత్వం నూతన పథకాలను ఏర్పాటు చేసి చేనేతకు బాసత గా నిలవాలి 6. నేతలకు హెల్త్ కార్డు వెంటనే ఏర్పాటు చేయాలి 7. చేనేత కార్మికులకు జిఎస్టి తొలగించాలి ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బదుగు సత్యనారాయణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సాయినియాదగిరి , చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు జెల్లా నరేందర్ (నందు), నామాల జగన్మోహన్, ఎలగందుల లెనిన్, పెండెం విగ్నేష్, వంగరి రమేష్, మిరియాల వెంకటేశం, రాపోలు శ్రీనివాస్, గంజి బాల నరసింహ, ఎక్కలదేవి శ్రీనివాస్ , జెల్లనరహరి, రచ్చ సంతోష్, గర్దాసు మనోహర్, హైట్ పాముల మీనయ్య, గుంటి రవీందర్, పారుపల్లి నరసింహ, బోడో కుమార్, మహేశ్వరం చంద్రమౌళి, చిందం యాదగిరి, పసునూరి ప్రభాకర్, బోడ ఈశ్వర్, కర్నాటి వెంకటేశం, చిందం సత్యనారాయణ, సుంకి విక్రమ్, గుంటి రమేష్, కూరపాటి నవీన్, మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు..

## 5వ వార్డ్ సభ్యులు యాట శ్రావణి -వినీత్‌ని పరామర్శించిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్

● ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్



తొలి అక్షరం/నెక్కొండ జనవరి 22: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన 5వ వార్డు నెంబర్ సభ్యురాలు అయిన శ్రావణి- వినీత్ లను వరంగల్ నిర్మల్ హాస్పిటల్ లో కిడ్నీ ఆపరేషన్ చేసుకున్న నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ 5వ వార్డ్ సభ్యులు యాట శ్రావణి -వినీత్ ని పరామర్శించిన నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్,వార్డ్ సభ్యులు మెరుగు విజయ్, రావుల మధుకర్ రెడ్డి,ముద్రబోయిన శ్రీకాంత్, రామరపుశిరీష-రాము, కందిక ఉమా,మౌటం మౌనిక -కృష్ణం రాజు, జెండా రవి,దేవానబోయిన విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మండల ఏవో, ఏఈఓలను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు

● చెరువు ముందు తండా సర్పంచ్ మంగమ్మ- శ్రీనివాస్

● చిన్న కొర్పోల్ గ్రామ సర్పంచ్ బానోత్ అనిత -భద్రు నాయక్



తొలి అక్షరం/నెక్కొండ జనవరి 22: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామం పరిధిలో చెరువు ముందు తండా సర్పంచ్ మరియు చిన్న కొర్పోల్ గ్రామ సర్పంచ్ లు నెక్కొండ మండల వ్యవసాయ అధికారులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నెక్కొండ మండల ఏవో ఆఫీసర్ నాగరాజు, మరియు ఏఈఓ అఖిల్ లని శాలువాతో సన్మానించి, నూతనంగా ఎంపికైన చెరువు తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ -శ్రీనివాస్ మరియు చిన్న కొర్పోల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత -బద్రు నాయకు లు నెక్కొండ మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ నాయకులు రోడ్డు తండా శ్రీకాంత్ చెరువు ముందు తండా భూక్య బాలు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గంజిలో చెత్త కుప్పలతో ఇబ్బందులు



● సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు వేడుకున్న ఫలితం శూన్యం ● రంగంలోకి దిగిన బీజేపీ యువ నాయకుడు అందేలా సందీప్ ● తక్షణమే సొంత నిధులతో సమస్యను పరిష్కరించారు



తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 22: షాద్‌నగర్ పట్టణంలోని 20వ వార్డులో ఉన్న ప్రముఖ వ్యాపార కేంద్రం గంజిలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాల కారణంగా వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుర్వాసన, దోమల బెడదతో పాటు రాకపోకలకు కూడా ఆటంకం ఏర్పడింది.ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన లేకపోవడంతో వ్యాపారులు విసుగు చెంది తమ గోడును బీజేపీ యువ నాయకుడు అందేలా సందీప్ యాదవ్‌కు వినిపించారు.సమస్య తీవ్రతను తెలుసుకున్న వెంటనే సందీప్ యాదవ్ స్వయంగా ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఆలస్యం చేయకుండా జేసీబీ, ట్రాక్టర్‌ను పిలిపించి అక్కడ పేరుకుపోయిన వ్యర్థాలను తొలగింపజేశారు.దీంతో వ్యాపారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా సందీప్ యాదవ్ మాట్లాడుతూ.... అధికారులు వచ్చి పరిష్కరించేందుకు సమయం పడుతుందని , భావించి వెను వెంటనే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. కాలనీ వాసులు, వ్యాపారులకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిశుభ్రమైన పరిసరాలు, సౌకర్యవంతమైన వాణిజ్య వాతావరణం కల్పించడమే నా లక్ష్యమని హామీ ఇచ్చారు.త్వరితగతిన సమస్య పరిష్కరించినందుకు వ్యాపారులు సందీప్ యాదవ్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అవసరమని, మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు

# రహదారి భద్రత - మనందరి బాధ్యత: ఎస్.వి మోడల్ హైస్కూల్లో ఘనంగా ప్రతిజ్ఞ కార్యక్రమం

**విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన రహదారి భద్రత ప్రతిజ్ఞ..!**

**రహదారి భద్రతపై విద్యార్థుల చైతన్యం.. నిబంధనలు పాటిస్తామని ప్రమాణం:**





తొలి అక్షరం/మిర్యాలగూడ/జనవరి: 22: మిర్యాలగూడ పట్టణంలోని వాసవి నగర్ ఎస్.వి. మోడల్ హై స్కూల్లో విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ హాజరై, రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమితులు గౌరవించడం వంటి అంశాలపై ఆయన వివరించారు.అదేవిధంగా పాఠశాల బస్సులో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా విద్యార్థులకు సూచనలు చేశారు. స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు క్యూలో నిలబడి నెమ్మదిగా ఎక్కాలని, దిగేటప్పుడు బస్సు పూర్తిగా ఆగిన తర్వాత మాత్రమే దిగాలని తెలిపారు. బస్సు లోపల కూర్చుని ప్రయాణించాలి, కిటికీల నుంచి చేతులు బయట పెట్టకూడదు, డ్రైవర్‌ను గందరగోళానికి గురిచేయకూడదని సూచించారు. ఈ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అన్నారు.అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ అలీమ్ పాల్గొని, చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాం సుందర్ మాట్లాడుతూ, విద్యార్థులు రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకుంటే, భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. పాఠశాల స్థాయిలోనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, ఇది ప్రతి రోజు పాటించాల్సిన జీవన విధానమని చెప్పారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులకు కూడా రహదారి భద్రతా సందేశాన్ని చేరవేసి, సమాజంలో మార్పు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించగా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని, ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలోపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ అవకాశం ఇస్తే బరిలోకి ...23వ వార్డు నుంచి వడ్ల అఖిల్ చారి కౌన్సిలర్ పోటీకి సన్నద్ధం

**● ప్రజాసేవే రాజకీయ ధ్యేయం: కౌన్సిలర్ పోటీపై అఖిల్ చారి స్పష్టీకరణ**



తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 22: షాద్‌నగర్ మున్సిపాలిటీ రాజకీయలలో అవకాశవాదులు ఒక్కరుగా బయటికి వస్తున్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే 23వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమని యువ నాయకుడు వడ్ల అఖిల్ చారి స్పష్టంగా ప్రకటించారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నానని ఆయన వెల్లడించారు.యువతకు నాయకత్వ అవకాశాలు ఇవ్వాలన్న సంకల్పంతో ముందుకు వస్తున్నానని అఖిల్ చారి తెలిపారు. యువకులు తలచుకుంటే ఏదైనా సాధ్యమే. సమాజంలో మార్పు తీసుకురావాలంటే యువతే ముందుండాలి. అలాంటి యువతకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలి అంటూ తన మనసులోని భావాలను బహిర్గతం చేశారు.ఇప్పటికే వివిధ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల సమస్యలను దగ్గర నుంచి గమనిస్తున్నానని ఆయన అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, పేదల సంక్షేమం వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విలువలపై విశ్వాసంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు. పార్టీ పెద్దలు, నాయకులు తనకు అవకాశం ఇస్తే ప్రజల ఆశల్ని నెరవేర్చేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. "ప్రజలే నా బలం, ప్రజలే నా ప్రేరణ" అని అన్నారు.23వ వార్డులో ఇప్పటికే ఈ ప్రకటన రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. యువ నాయకుడిగా అఖిల్ చారి ముందుకు రావడం స్థానిక రాజకీయాల్లో కొత్త మార్పు తీసుకువస్తుందని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.పార్టీనిర్ణయంపైఇప్పుడు అందరి చూపు కేంద్రీకృతమైంది.

# నియోజకవర్గ వ్యాప్తంగా డ్వాక్రా మహిళా భవనాలకు త్వరలో శంకుస్థాపన

**● దాదాపు 7 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో భవనాల నిర్మాణం ● భవనాలకు త్వరలో శంకుస్థాపన చేసి ఏప్రిల్-మే నెలలోనే అందుబాటులోకి భవనాలు ● మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నదే మా ప్రభుత్వ యొక్క ముఖ్య ఉద్దేశం ● మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 22: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళను దృష్టిలో పెట్టుకొని అన్ని రంగాలలో వారికి ఆర్థిక చేయూతనందిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఎంతో అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు.కానీ షాద్ నగర్ నియోజకవర్గం లోని ఆరు మండలాలను కలుపుకొని మహిళా సంఘాలకు సొంత భవనాలు లేని కారణంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కనీసం మహిళలు సమావేశమై మాట్లాడుకోవడానికి కూడా సమావేశం మందిరాలు పక్క భవనాలు లేకపోవడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.ముఖ్యంగా స్వయం సహాయక మహిళా సంఘాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ వ్యాప్తంగా 70 వరకు మహిళా సంగం పక్కా భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. త్వరలోనే భవనాలకు శంకుస్థాపన చేసి ఏప్రిల్ లేదా మే నెలలో ఈ భవనాలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఈ భవనాల నిర్మాణానికి సిద్ధంగా ఉండాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 7 కోట్ల రూపాయలతో మహిళా భవనాలను నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. దాదాపు షాద్ నగర్ నియోజకవర్గంలో 157 గ్రామపంచాయతీలో నేను ఎక్కడికి వెళ్లిన మాకు మాట్లాడుకోవడానికి పక్కా భవనాలు లేవనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని వారికి పక్కా భవనాలు నిర్మించి ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా చౌదరిగుడా మండలం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నూతనంగా ఏర్పడడం మండలం కాబట్టి ఆ మండలానికి 22 డ్వాక్రా మహిళా సంఘం భవనాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఫరూక్నగర్ మండలానికి 17 డ్వాక్రా భవనాలు, కేశంపేట మండలానికి 11, కొందుర్గు మండలానికి 9 డ్వాక్రా మహిళా భవనాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నయ్య ముదిరాజ్, రఘునాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అగనూరి బసవేశ్వర్, సర్వర్ పాషా,పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాం మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేకల కాంతమ్మకు నివాళిఅర్పించిన పసుమర్తి

తొలి అక్షరం/కల్లూరు, జనవరి 22: మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు మేకల ప్రసాద్ మాతృమూర్తి మేకల కాంతమ్మ భౌతికాయమును దర్శించిన ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు ఘన నివాళులర్పించారు. కాంతమ్మ వృద్ధాప్య సమస్యలు, అనారోగ్య సమస్యలతో పరమపదించగా పుష్పాంజలి ఘటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుమారుని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.కల్లూరు కాంగ్రెస్ నాయకులు బొప్పన శ్రీనాథ్, దామాల రాజు, ఉబ్బన రాంబాబు, కాష్మోళ్ల పురుషోత్తం, దయాల కిషోర్ దత్తు, కట్టా గోపాలరావు,అభిమానులు పాల్గొన్నారు.



# పరకాల పట్టణ సమస్యలపై బీజేపీ నిరసన

**పరకాలకు తీరం అన్యాయం చేసింది బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు**

**బిజెపి కి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం -డా. పగడాల కాళీ ప్రసాద్ రావు.**



తొలి అక్షరం/పరకాల, జనవరి 22:రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పరకాల పట్టణ ప్రజలు బిజెపి కి అవకాశం ఇస్తే పరకాల అభివృద్ధి చేసి చూపిస్తాం అని బిజెపి రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు.పరకాల పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్,కాచం గురు ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ...పరకాల అభివృద్ధిని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కమిషన్ల కోసమే పనులు ప్రారంభించారని,ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కమిషన్ రాకపోవడంతో అభివృద్ధి పనులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.పరకాల పట్టణంలో టూ లెట్ బోర్డుల పరిస్థితి దయనీయంగా మారిందని,వ్యాపారాలు లేక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉద్యమం జరిగిన సమయంలో అప్పటి ఎమ్మెల్యే విదేశీ పర్యటనల్లో మునిగిపోయారని ఎద్దేవా చేశారు.ప్రస్తుతం జిల్లాల పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా పరకాలకు అమరవీర జిల్లా,మెడికల్ కాలేజీ తీసుకురావడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాలపై స్పందించకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఒకవేళ పరకాల అమరవీరుల జిల్లా కోసం రాజీనామా చేస్తే మము మేకు మద్దతు తెలిపి గెలిపిస్తామని పేర్కొన్నారు.పరకాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని 22 వార్డుల్లో గెలిపిస్తే పరకాల అభివృద్ధిని చేసి చూపెడతామని హామీ ఇచ్చారు.కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని,రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారని,ఢిల్లీ స్థాయిలో పోరాడి అయినా పరకాల అభివృద్ధిని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.కమిషన్లకు అతీతంగా పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చందుపట్ల రాజేందర్ రెడ్డి,ఆర్పి జయంత్ లాల్,దేవునూరి మేఘనాథ్,కొలనుపాక భద్రయ్య,బెజ్జంకి పూర్ణచారి,ఎర్ర రామన్న,సంఘ పురుషోత్తం,దగ్గు విజేందర్ రావు,కుక్కల విజయ్,బాసాని సోమరాజు,ఎరుకల దివాకర్,నాగెల్లి రంజిత్,రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్,పాలకుర్తి తిరుపతి,సల్పల సురేష్,పైండ్ల రంజిత్,వెలిశెట్టి శారద,వేముల సదారాణి,దంచనాదుల సత్యనారాయణ,పావుశెట్టి శ్రీనివాస్,దుబాసి కృష్ణ ప్రసాద్,కక్కు రాజు,బూత్ అధ్యక్షులు ఆకుల శ్రీధర్,సాదా మధుకర్,కృపేందర్ రెడ్డి,మరాఠి నర్సింగ్,ముత్యాల దేవేందర్,దామ సతీష్,సంగా నరేష్,తడక విక్రం,బీరం రాజిరెడ్డి,దాసరి వెంకటేశ్వర్లు,చంద్రమోహన్,పల్లె బోయిన భద్రయ్య,గునిగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# వెలి జర్లలో సీఎం కప్ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు

**● గ్రామీణ యువతకు క్రీడలతో కొత్త దారి**



తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 22: చదువుతో పాటు క్రీడలు కొనసాగితేనే యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ పిలుపునిచ్చారు. వెలి జర్ల జడ్పి హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్2026 క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను ఉపాధ్యాయులు , గ్రామ పాలకవర్గం సభ్యుల సమన్వయంతో పకడ్బందీగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... చదువుతో పాటు క్రీడలు ఉంటే విద్యార్థుల్లో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచే రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ వేదికను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను ప్రదర్శించి మండల, జిల్లా స్థాయిలకు ఎంపిక కావాలని సూచించారు. ఆటలు యువతను క్రమశిక్షణ గల మార్గంలో నడిపిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతాయని తెలిపారు.క్రీడల ద్వారా శారీరక, ఆయా రంగాలలో అవకాశాలు ఉన్నాయని, క్రీడల్లో ప్రతిభ కనబరిచి తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.వెలి జర్ల క్లస్టర్ పరిధిలో వాలీబాల్, కబడ్డీ, షటిల్, క్రికెట్ వంటి క్రీడలతో గ్రామాల మధ్య పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో ఎంపికైన జట్లను మండల స్థాయికి, అనంతరం జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు.క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల ద్వారా సహనం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, యువత మొబైల్ ఫోన్లు, అనవసర అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు.గ్రామ పంచాయతీ తరఫున క్రీడా సౌకర్యాల అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి, పిడీ సర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను కేటీఆర్ ప్రశ్నించినందుకే నోటీసులా?

**● కాంగ్రెస్ కక్ష సాధింపు రాజకీయాల పరాకాష్ట ● ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్ర విమర్శలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 22:** కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలను ప్రశ్నించే గొంతులను భయపెట్టే రాజకీయానికి తెరలేపిందని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఘాటుగా మండిపడ్డారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ప్రశ్నించే నాయకులపై నోటీసుల పేరిట దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు.మొన్న మాజీ మంత్రి హరీష్ రావుకు, నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని ఉద్దేశపూర్వక రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ నోటీసుల నాటకం ఆడుతున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో పాలన పూర్తిగా తప్పుదారి పట్టిందని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతు సమస్యలు, ప్రజా సంక్షేమం వంటి కీలక అంశాలపై మాట్లాడే ధైర్యం కాంగ్రెస్‌కు లేకుండా పోయిందని నవీన్ రెడ్డి విమర్శించారు. అందుకే ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తోందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీకి చట్టం పట్ల, న్యాయస్థానాల పట్ల సంపూర్ణ గౌరవం ఉందని స్పష్టం చేసిన ఆయన.. ఎన్ని నోటీసులు ఇచ్చినా ప్రజల పక్షాన నిలబడి పోరాటం ఆపేది లేదని తేల్చిచెప్పారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయలేరని హెచ్చరించారు.నోటీసులతో ప్రజల గొంతు నొక్కాలనుకుంటే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజల పక్షాన పోరాడే ప్రతి నాయకుడిపై నోటీసుల పేరిట దాడులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ దివాళా తనానికి నిదర్శనమని నవీన్ రెడ్డి విమర్శించారు.



# ఒక్క క్షణం కిక్కు.. జీవితాంతం చిక్కు

- తాగి తూలకండి.. ప్రాణాలను బలి తీసుకోకండి
- తార్నాక ఫ్లైఓవర్ కింద ఉస్మానియా యూనివర్సిటీ పోలీసుల మెరుపు తనిఖీలు
- ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) సత్యనారాయణ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి22:** మద్యం సేవించి వాహనం నడపడం అంటే మిమ్మల్ని మీరు ప్రమాదంలోకి నెట్టుకోవడమే కాదు ఎదుటివారి ప్రాణాలను బలి తీసుకోవడమే అని ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) సత్యనారాయణ హెచ్చరించారు.గురువారం రాత్రి తార్నాక ఫ్లైఓవర్ కింద పోలీసులు భారీ స్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సి.ఐ. సత్యనారాయణ మాట్లాడుతూ.... వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మద్యం మత్తులో వాహనాలు నడిపి కుటుంబాలను రోడ్డున పడేయవద్దని కోరారు.తనిఖీల్లో పట్టుబడిన వారిపై ఆర్టిఏ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.వాహనాలను సీజ్ చేసి కోర్టుకు రిమాండ్ చేస్తామని స్పష్టం చేశారు.కేవలం జరిమానాతో సరిపెట్టకుండా, నిబంధనలు అతిక్రమిస్తే జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించారు. విందులు, వినోదాల్లో పాల్గొని మద్యం సేవించిన వారు సొంత వాహనాలు నడపకుండా క్యాబ్ సర్వీసులు లేదా డ్రైవర్లను నియమించుకోవాలని సూచించారు. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తనిఖీల్లో పలువురు వాహనదారులు పట్టుబడగా, వారి వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రకృతి వనరులపై కబ్జా కోరలు.. చెరువులు, కుంటలే లక్ష్యంగా భూబకాసురుల పంజా!

**● నెల్లికుదురు మండలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకై ప్రజాక్షేత్రంలో పోరాటం.. అదనపు కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు ● స్వార్థ ప్రయోజనాల కోసం చెరువు శిఖం భూములను చెరబడుతున్న అక్రమార్కులు; ప్రమాదంలో పర్యావరణం, వ్యవసాయం ● సమగ్ర విచారణ జరిపి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు విన్నపం ● ప్రభుత్వ భూమి ప్రజా ఆస్తి అని, దానిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేసిన సామాజిక కార్యకర్తలు**


**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 22:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఇనుగుర్తి ప్రకృతి ప్రసాదించిన వనరులపై అక్రమార్కుల కన్ను పడింది. తరతరాలుగా గ్రామాల దాహార్తిని తీరుస్తూ, సాగునీటికి ఆధారంగా నిలిచిన చెరువులు, కుంటలు ఇప్పుడు భూబకాసురుల ఆకలికి బలవుతున్నాయి. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఇనుగుర్తి మండలంలో ప్రభుత్వ భూములు మరియు నీటి వనరుల ఆక్రమణలు పరాకాష్టకు చేరడంతో, స్థానిక యువత మరియు సామాజిక కార్యకర్తలు "ప్రజాస్వరాలు" పేరుతో ఉద్యమ బాట పట్టారు. మండలంలోని ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ అనిల్ కుమార్ గారికి శనివారం వినతిపత్రం సమర్పించారు.**వినాశనానికి దారితీస్తున్న కబ్జాలు:** ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు వరిపల్లి అనిల్ కుమార్, బొల్లం ఎల్లయ్య, వరిపెల్లి మహేష్ కుమార్, బానోత్ నరేష్ కుమార్ లు మాట్లాడుతూ.. నెల్లికుదురు మండలంలోని పలు గ్రామాల్లో విలువైన ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు అడ్డగోలుగా ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చెరువు శిఖం భూములు, కుంటలు, వాగుల పరివాహక ప్రాంతాలను మట్టితో పూడ్చివేసి ప్లాట్లుగా మార్చడం లేదా సాగు భూములుగా మార్చుకోవడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.**దెబ్బతింటున్న భూగర్భ జలాలు - రైతుల ఆందోళన:** చెరువులు, కుంటలు కనుమరుగైతే గ్రామాల ఉనికికే ప్రమాదమని వారు హెచ్చరించారు. నీటి నిల్వ ప్రాంతాలు ఆక్రమణకు గురవ్వడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశం లేక భూగర్భ జలమట్టం దారుణంగా పడిపోతోందని, దీనివల్ల భవిష్యత్తులో రైతాంగం తీవ్ర సాగునీటి కొరత ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పశుపక్షాదుల దాహార్తి తీర్చే వనరులు లేకపోతే పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.**అధికారుల స్పందన కోరుతున్న బాధితులు:** రెవెన్యూ, పంచాయతీ రాజ్, మరియు నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో



పర్యటించి, సర్వే నిర్వహించి ఆక్రమణలను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. "ప్రభుత్వ భూమి అంటే ఎవరో ఒకరి సొత్తు కాదు, అది ప్రజలందరి ఉమ్మడి ఆస్తి" అని వారు స్పష్టం చేశారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆక్రమణలను తక్షణమే తొలగించి ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.**అవగాహన మరియు చైతన్యం:** ఈ పోరాటం కేవలం ఫిర్యాదులకే పరిమితం కాకుండా, గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసే దిశగా సాగుతుందని వారు తెలిపారు. ప్రకృతి సంపదను కాపాడుకోకపోతే రాబోయే తరాలకు మనం ఎడారిని మిగిల్చినట్లు అవుతుందని పిలుపునిచ్చారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ ఫిర్యాదు మండల రాజకీయ, పాలనా వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది.

# ప్రాణం అమూల్యం.. నిబంధనలే రక్షణ కవచాలు

- అరైవ్ అలైవ్...నిమిషం తొందర జీవితకాలం కన్నీరు
- మృత్యుపాశంలా మారుతున్న నిర్లక్ష్యం
- రక్షణ కవచాలు..మీ ప్రాణ బంధువులు
- స్మార్ట్ ఫోన్..స్మశానానికి దారి కావద్దు
- మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీహెచ్.శ్రీధర్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి22:** నిత్యం పెరుగుతున్న రహదారి ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నగర పోలీసులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది.ఈ సందర్భంగా మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీహెచ్.శ్రీధర్ తొలి అక్షరం ఎడిటర్ ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు.వేగం, నిర్లక్ష్యం కలగలిసి అమూల్యమైన ప్రాణాలను ఎలా బలి తీసుకుంటున్నాయో వివరిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను విధిగా పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీహెచ్. శ్రీధర్ మాట్లాడుతూ...నేటి యాంత్రిక జీవనంలో ప్రజలు వేగంగా పయనించడం సర్వసాధారణమైపోయింది. అయితే ఈ వేగం విచక్షణ కోల్పోతే ప్రాణాంతకంగా మారుతోంది.ట్రాఫిక్ ప్రమాదాల పెరుగుదలపై తీవ్ర ఆందోళన చెందుతున్నాం. అజాగ్రత్త వల్ల జరిగే ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది.ఈ పరిస్థితిని నివారించేందుకే 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రారంభించాం.మనం గమ్యాన్ని చేరుకోవడమే కాదు, క్షేమంగా చేరుకోవడం ముఖ్యం అని డీసీపీ శ్రీధర్ ఉద్ఘాటించారు.

**ప్రమాదాల మూలాలు - నివారణ మార్గాలు:**

ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడమే.ముఖ్యంగా ఈ క్రింది అంశాలపై వాహనదారులు దృష్టి సారించాలి అని డీసీపీ వివరించారు. సిగ్నల్ జంపింగ్ వద్దు (స్టాప్ అండ్ గో): చాలా మంది సిగ్నల్ జంపింగ్ వల్ల జరిగే నష్టాన్ని తక్కువ అంచనా వేస్తారు.ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఎరుపు రంగు పడగానే ఆగడం మీ బాధ్యత.తొందరపడి సిగ్నల్ దాటడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే ప్రమాదం ఉంది. ఒక నిమిషం ఆపినందువల్ల ఏ పనీ ఆగిపోదు కానీ అదే నిబంధన ఉల్లంఘిస్తే జీవితమే ఆగిపోవచ్చు అని ఆయన హెచ్చరించారు.

**రాంగ్ రూట్ డ్రైవింగ్ (రాంగ్ సైడ్ డ్రైవింగ్):**

కొద్ది దూరం తగ్గించుకోవచ్చని సమయం ఆదా అవుతుందని తప్పు మార్గంలో ప్రయాణించడం ఆత్మహత్యాసదృశ్యం.ఇది మిమ్మల్ని మాత్రమే కాకుండా నిబంధనలు పాటిస్తున్న ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తుంది.ఇలాంటి చర్యలు ఘోరమైన పరిణామాలకు దారితీస్తాయి.

**హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ - ప్రాణాలకు రక్ష:**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి.ఇవి కేవలం చలానాల భయం కోసం కాదు ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయాన్ని, తీవ్రమైన గాయాలను తగ్గించే రక్షణ కవచాలు.ఈ చిన్నపాటి జాగ్రత్త మీ జీవితాన్ని కాపాడుతుంది.

**సెల్ ఫోన్ డ్రైవింగ్ నివారించండి:**

వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం లేదా మెసేజ్ చేయడం వల్ల దృష్టి పూర్తిగా మళ్లిపోతుంది.ఒక్క క్షణం అజాగ్రత్త జీవితకాల విషాదానికి దారి తీస్తుంది.డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ కాల్స్, మెసేజ్‌లు దూరంగా ఉండటం అత్యవసరం. ప్రత్యామ్నాయంగా, సురక్షితమైన చోట వాహనాన్ని నిలిపి ఫోన్ మాట్లాడుకోవచ్చు. మా సందేశం ఒక్కటే..ట్రాఫిక్ నియమాలు మిమ్మల్ని శిక్షించడానికి కాదు మిమ్మల్ని రక్షించడానికి రూపొందించబడ్డాయి. ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. మనం సురక్షితంగా వెళ్దాం, ఎదుటివారిని సురక్షితంగా వెళ్లనిద్దాం. పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుంది, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుంది.కానీ అంతకు మించి, ప్రతి ఒక్కరిలోనూ స్వీయ నియంత్రణ, భద్రతా భావం పెంపొందించడమే మా లక్ష్యం అని డీసీపీ శ్రీధర్ స్పష్టం చేశారు.

**ఇంటి వద్ద మీ కోసం..జ్ఞాపకం ఉంచుకోండి:**

ఇంటి వద్ద మీ కోసం మీ కుటుంబ సభ్యులు కళ్లకు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. వారి చిరునవ్వుల కోసం అయినా మీ క్షేమం కోసం అయినా ట్రాఫిక్ నిబంధనలను పాటించండి.క్షేమంగా వెళ్ళండి - సురక్షితంగా చేరుకోండి అంటూ డీసీపీ సీహెచ్.శ్రీధర్ పేర్కొన్నారు.

# గిరిజన జాతర.. మేడారం !



కొయ్య సెక్కితె బొమ్మరా..కొలిచి మొక్కితె అమ్మరా..! అంటూ కవి అందెశ్రీ పాడిన పాట ఎంతో అద్భుత మైనది. అందులో ఆధ్మాత్మిక తత్వ చింతనను బాగా వెలవరించారు. భారతదేశ పురాణెతిహాసాల్లో విగ్రహాలు, దేవుళ్లు, పూజలు కూడా అంతా నమ్మకం, విశ్వాసం, భక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే చెట్టు, పుట్టా, గాలీ,నీరు, రాయీరప్పా అన్నీ మనకు దైవాలే. మనకు మేలుచేస్తున్న ప్రకృతిని దైవంగా కొలవడం ఒక్క భారతీయ సంస్కృతిలోనే చూస్తున్నాం. నమ్మకంతో పూజించడం మన ఆచారం. అది దేవత కావచ్చు..మైసమ్మ, మారెమ్మ ఇలా ఏ రూపంలో అయినా గ్రామదేవతనలు కొలవడం ఆచారంగా వస్తోంది. అలాంటి ఓ అద్భుతమైన ఆచారంతో కోట్లాదిమంది ఆరాధ్యదైవాలుగా వెలిసిన వారే సమ్మక్క- సారలమ్మలు. సామాన్యమైన గిరిజన కుటుంబానికి చెందిన వీరు అసామాన్యంగా భక్తులు మనస్సులో నిలిచిపోయారు. కేవలం గిరిజనుల నమ్మకం ఇప్పుడు సమస్త జనజాతికి నమ్మకంగా, ఆరాధ్యంగా ఆ దేవతలు వెలిశారు. రెండేళ్లకోమారు జరిగే మేడారాం గిరిజన జాతర చూస్తే..ఆ అమ్మలు జనహృదయంలో ఎంతగా గూడుకట్టుకున్నారో చెప్పలేం. ఇదంతా అమ్మల మీద ఉన్న గౌరవం కావచ్చు..నమ్మకం కావచ్చు.. విశ్వాసం కావచ్చు...కొలిచి మొక్కిన వారికి కొండంత వేల్పులుగా వారు నిలిచి పోయారు. గుడిలేదు.. గంటలు లేవు...కట్టుబాట్లు లేవు..పూజలు, ఆరాధనలు,,హారతులు వంటివి ఏవీ లేకుండా నేరుగా అమ్మలను తలచుకుని మొకకకుని రావడం అన్న ఆధ్యాతిక జాతర బహుశా ప్రపంచంలో ఎక్కడా కానరాదు. ప్రపంచం లోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం కాబోతున్నది. ప్రారంభానికి ముందే వేలాదిగా భక్తులు తరలివచ్చి గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. మేడారం అంటే గొప్ప జాతర .. రెండేళ్ల కొకసారి వన దేవతలు భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదిస్తారు. ఇది కేవలం జాతర మాత్రమే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధికెక్కింది. జాతర వచ్చిదంటే తెలుగు రాష్ట్రాలతో పాటు.. భారతదేశం.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు మేడారంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుంటారు. కుంభమేళా తర్వాత కోట్ల సంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్సవంగా నిలిచింది. నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది గద్దెలను అభివృద్ధి చేశారు. జాతరకు నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తారు. నిజానికి వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లి-కూతుర్లు... తెలంగాణ ప్రాంతాన్ని కాకతీయ రాజులు సుమారు 700 సంవత్సరాలు పరిపాలించారు. సమ్మక్క సారలమ్మలు జగిత్యాల జిల్లా ప్రాంతానికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులులు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను చూసి.. ఆ పాపను తీసుకెళ్లి పెంచుకున్నాడని చరిత్ర ద్వారా తెలుస్తుంది. అప్పటి వరకు కరువు.. కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు... సమ్మక్క రాకతో సమస్యలు తగ్గిపోయాయి. అంతేకాదు.. ఎలాంటి జబ్బునైనా ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యా యని చెబుతుంటారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు.... గిరిజన దొర...తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరి దాంపత్య జీవనంలో సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా... పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించాడని చరిత్ర చెబుతోంది. కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మక్క దగ్గర మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. మూడు సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం... మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్ధానికి సిద్ధమయ్యారు. బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మరణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైందని చెబుతుంటారు. సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' అని ఆ మాటల సారాంశం. ఈ మాటలను అమ్మ ఆదేశంగా భావించిన గిరిజనులు.. అప్పటి నుంచి అమ్మలకు జాతర నిర్వహిస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంలో ఈ మహా జాతర జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో అనేక సంప్రదాయాలు పాటిస్తారు. మొదటిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకొస్తారు. రెండవ రోజు చిలుకల గుట్టలోని కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడవ రోజు అమ్మవార్లు సమ్మక్క, సారక్క ఇద్దరూ గద్దెలపై కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తారు. నాలుగవ రోజు సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. దీంతో మేడారం జాతర ముగుస్తుంది. ఈ పూజలను వంశపారంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహిస్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని సమర్పించు కోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం.

# చదువులతల్లి సరస్వతి పుట్టిన రోజు



**• వసంత పంచమి పుణ్యతిథి శుభప్రదం**

**• అక్షరాభ్యాసాలకు ప్రత్యేకం**

**బాసర,జనవరి22:** మాఘ మాసం అంటేనే పర్వదినాలను మోసుకొచ్చేది. ఈ మాసంలో వచ్చే వసంత పంచమితో ఈ పర్వదినాలు ప్రారంభమవుతాయి. ఈ వసంత పంచమిని శ్రీపంచమి అని కూడా అంటారు. ఈ ఏడాది జనవరి 23న శుక్రవారం వసంత పంచమి వచ్చింది. సాక్షాత్తూ చదువుల తల్లి సరస్వతీ దేవి ఈ రోజే జన్మించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రల్లోని అన్ని ప్రముఖ దేవాలయాలు.. బాసర, వర్గిల్, విజయవాడలోని కనక దుర్గమ్మ దేవాలయాలకు భక్తులు పోటెత్తనున్నారు. ఈ రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే.. వారికి విద్యాబుద్ధులు వికసించి.. భవిషత్తులో ఉన్నత స్థానాలకు చేరతారని నమ్మిక. అందుకే ఈ రోజు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతారు. ఈ ఏడాది పంచమి తిథి జనవరి 23 శుక్రవారం తెల్లవారుజామున 2.28 గంటలకు ప్రారంభమవుతుంది. మర్నాడు అనగా.. శనివారం తెల్లవారుజామున 1.46 గంటలకు ముగుస్తుంది. సూర్యోదయం తిథిని ప్రామాణికంగా తీసుకుంటారు కనుక.. జనవరి 23న వసంత పంచమి జరుపుకోవాలని పండితులు స్పష్టం చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 7:15 నుంచి మధ్యాహ్నం 12:33 గంటలలోపు సరస్వతీ పూజకు మంచి సమయమని భక్తులకు సూచిస్తున్నారు. పురాణాల ప్రకారం.. బ్రహ్మదేవుడు యావత్ సృష్టికి వాక్కును అందించడానికి సరస్వతీ దేవిని ఈ రోజే.. వసంత పంచమి వేళ సృష్టించారని చెబుతారు. అందుకే ఈ మాఘ శుద్ధ పంచమి సరస్వతీ దేవి జన్మదినంగా పరిగణిస్తారు. విద్యార్థినీ విద్యార్థులతోపాటు సంగీత, సాహిత్య కళాకారులకు ఈ శ్రీ పంచమి గొప్ప పర్వదినమని అభివర్ణిస్తారు. ఆ క్రమంలోనే తమ చిన్నారులతో అమ్మవారి దేవాలయాలకు తల్లిదండ్రులు తరలివెళ్తారు.ఈ వసంత పంచమి వేళ జరిపే పూజల్లో పసుపు వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. పసుపు రంగు.. వసంతకాలం రాకకు సంకేతంగా భావిస్తారు. అలాగే మనలోని జ్ఞానానికి పసుపు వర్ణం సంకేతం. అందుకే ఈ రోజు సరస్వతీ దేవిని దర్శించుకునే భక్తులంతా పసుపు రంగు దుస్తులు ధరిస్తారు. అంతేకాకుండా ఈ రోజు పలు శుభకార్యాలకు అనుకూలమైన తిథి అని పండితులు వివరిస్తారు. అమ్మవారికి.. పసుపు రంగులో ఉండే కేసరి, పులిహోర, పసుపు రంగు తీపి పదార్థాలను నైవేద్యంగా నివేదిస్తారు. వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో శుభప్రదం. అందుకే తెలంగాణలోని నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రంలో ఈ వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం కోసం వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఈరోజు కేవలం అక్షరాభ్యాసాలకు మాత్రమే కాదు.. కొత్త పని ప్రారంభాలకు, వ్యాపారం ప్రారంభానికి, పిల్లలకు పుట్టి వెంట్రుకలు తీయడానికి, అన్నప్రాసన చేయడానికి, నూతన గృహప్రవేశాలు వంటి అనేక శుభకార్యాలకు అత్యంత అనుకూలమైన తిథిగా పండితులు చెబుతారు. ఈరోజున సరస్వతి గుడికి వెళ్లి అమ్మవారికి పూజలు చేయడం, ఇంట్లో సరస్వతీ దేవి పూజ చేయడం, సరస్వతి మంత్రాలు చదవడం, చదువుకునే పిల్లలు మనసులో కోరికలను అమ్మవారికి చెప్పుకోవడం వల్ల సరస్వతీ దేవి అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం. అంతే కాకుండా ఈ వసంత పంచమి రోజు ఎవరైతే సరస్వతి దేవికి పూజ చేస్తారు వారికి అమ్మవారి ఆశీస్సులతో పాటు ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరిగి చదువులపై మనసు లగ్నం చేయగలుగుతారని మన పురాణాల్లో చెప్పబడింది. అంతేకాకుండా ఈరోజు చేసే దానాలకు కూడా విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అందుకే ఈ వసంత పంచమి రోజు విద్యార్థులు పెన్నులు, బలపాలు, పుస్తకాలు, పెన్సిళ్లు వంటివి తోటి విద్యార్థులకు దానం చేస్తారు. వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం అత్యంత శుభప్రదమని పండితులు చెబుతున్నారు. ఈ రోజున చదువు ప్రారంభిస్తే పిల్లలు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పండితులు చెబుతున్నారు. పురాణాల ప్రకారం వసంత పంచమి అనేది జ్ఞాన దేవత సరస్వతి దేవి పుట్టిన రోజు కావడంతో పాటు వసంత రుతువు కూడా ప్రారంభమవుతుంది. అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు. ఆరోజు సరస్వతి దేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీ దేవి ఆరాధన వల్ల వాక్సుద్ధి కలుగుతుంది. సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పుస్తకాలు, పెన్నులు, బలపాలు వంటి విద్యాసంబంధిత వస్తువులను దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు..

# మేడారం గిరిజన జాతరకు భారీగా ఏర్పాట్లు

**• జాతరకు ముందే తరలివస్తున్న భక్తులు**

**• బెల్లం కొలుగోళ్లకు విపరీతమైన గిరాకీ**



**ములుగు,జనవరి22:** మేడారంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. ఈ ఏడాది జనవరి 28 నుంచి జనవరి 31 వరకు జరగనుంది. కోట్లాది మంది భక్తులు వనదేవతలను దర్శించుకునేందుకు వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 4వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది.గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి కులమతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తూ.. సమ్మక్క-సారక్కల త్యాగాలను, గిరిజన సంస్కృతిని సజీవంగా నిలబెడుతోంది. కాకతీయుల కాలం నుంచి ఇప్పటి వరకు మేడారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది. గిరిజన ఆదివాసీ జాతర సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరకు అన్నీ సిద్ధమవుతున్నాయి. జాతర సమయం సమీపిస్తున్నకొద్దీ అధికార యంత్రాంగం భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రెండేళ్లకోసారి నిర్వహించే జాతర వేడుకలు మాఘశుద్ధ పౌర్ణమికి ముందు నాలుగురోజులపాటు సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తులు కోలాహలంగా జరుపుకుంటారు. పేరుకే గిరిజన జాతర అయినప్పటికీ అన్నివర్గాలకు చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో వనదేవతలకు పూజలు చేస్తారు.ఈనెల 28నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా తల్లులను దర్శించి మొక్కులు చెల్లించడానికి భక్తజనం సిద్ధమవుతున్నారు. వనదేవతలకు బెల్లం కొనుగోలు చేసి భక్తులు పంచిపెడుతున్నారు. దీంతో బెల్లందుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్కెట్లో 10కిలోల బెల్లంముద్దలు రూ.50 కిలో అయితే రూ.55వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. దీంతో బెల్లం అమ్మకాలకు గిరాకీ పెరిగింది. దీనిని బంగారంగా భావించి అమ్మవార్లకు సమర్పిస్తారు.



# తాను ప్రేమలో ఉన్నట్లు ప్రకటించిన హీరోయిన్ ఫరియా అబ్దుల్లా



'జాతి రత్నాలు' సినిమాతో స్టార్‌డమ్ దక్కించుకున్న హైదరాబాదీ భామ ఫరియా అబ్దుల్లా ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. గ్లామర్‌కే పరిమితం కాకుండా నటన, డ్యాన్స్, ర్యాప్ సాంగ్స్‌తో మల్టీ టాలెంటెడ్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఫరియా.. తాజాగా తన వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫరియా, తాను ప్రస్తుతం ప్రేమలో ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఒక హిందూ అబ్బాయితో డేటింగ్ చేస్తున్నానని, ఇండస్ట్రీలో ఉంటూనే కెరీర్‌వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవడంలో తన ప్రియుడి మద్దతు ఎంతో కీలకమని వెల్లడించారు.ఫరియా మనసు దోచుకున్న ఆ వ్యక్తి సినీ పరిశ్రమకు చెందిన యంగ్ కొరియోగ్రాఫర్ కావడం విశేషం. ఇద్దరూ కలిసి పని చేస్తున్నామని, తనలోని డ్యాన్స్, మ్యూజిక్ టాలెంట్‌ను బయటకు తీసుకురావడంలో అతని పాత్ర చాలా ఉందని ఫరియా తెలిపారు. మతభేదాలపై వస్తున్న ప్రశ్నలకు కూడా ఆమె స్పష్టతనిచ్చారు. తాను ముస్లింను అయినప్పటికీ, హిందూ యువకుడితో ఉన్న ఈ బంధాన్ని కేవలం లవ్ అఫైర్‌గా చూడట్లేదని, ఇది ఒక బలమైన పార్ట్‌నర్‌షిప్ అని చెప్పారు. వరుస సినిమాలతో కెరీర్‌లో జోరు కొనసాగిస్తున్న ఫరియా.. తన ప్రేమ, వ్యక్తిగత జీవితంపై చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# నిర్మాతల ఆలోచన మారాలి



మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలు వసూళ్లు సాధించలేవని పలువురు నిర్మాతలు భావిస్తున్నారని, ఈ విషయంలో వారి ఆలోచనా ధోరణి మారాలని నటి మాళవిక మోహనన్ అభిప్రాయపడ్డారు. గతేడాది విడుదలై సంచలనం సృష్టించిన చిన్న చిత్రాల్లో 'కొత్తలోక: చాప్టర్ 1' ఒకటి. తక్కువ వ్యయంతో రూపొందినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని సూపర్ హిట్‌గా నిలిచింది. తాజాగా నటి మాళవిక మోహనన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మహిళా ప్రధాన చిత్రాలపై నిర్మాతల దృక్పథం గురించి మాట్లాడారు.మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలకు వసూళు రావనే భావన చాలా మంది నిర్మాతల్లో ఉందని, అందుకే కథానాయికలు ప్రధాన పాత్రల్లో నటించే చిత్రాలను అధిక బడ్జెట్‌తో నిర్మించడానికి ముందుకు రారని ఆమె అన్నారు. మహిళా కథలకు పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపకపోవడం వల్లనే అలాంటి సినిమాలు అరుదుగా వస్తున్నాయని మాళవిక పేర్కొన్నారు.అయితే ఈ ఆలోచనకు 'కొత్తలోక: చాప్టర్ 1' గట్టి సమాధానం చెప్పిందని ఆమె అన్నారు. యువ నటి ప్రధాన పాత్రలో నటించినప్పటికీ, ఆ చిత్రం రికార్డులు సృష్టించిందని, బాక్సాఫీస్ వద్ద అద్భుత వసూళ్లు సాధించిందని తెలిపారు. కల్యాణి ప్రియదర్శన్ ఆ పాత్రకు న్యాయం చేస్తుందనే నమ్మకంతోనే దర్శక నిర్మాతలు ముందుకు వెళ్లారని, అందుకే ఇంత పెద్ద విజయం సాధ్యమైందని ఆమె అన్నారు.గతేడాది ఆగస్టులో విడుదలైన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి మలయాళ చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డును నెలకొల్పిన విషయం తెలిసిందే. కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక 'జియో హాట్‌స్టార్'లో ప్రసారం అవుతోంది.

# ఓటీటీకి వచ్చేసిన సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ 'శంబాల'!

ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటించిన సినిమా 'శంబాల'. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమా, టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. సూపర్ నేచురల్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సినిమా, డిసెంబర్ 25వ తేదీన థియేటర్లకు వచ్చింది. 12 కోట్లతో నిర్మితమైన ఈ సినిమా, 20 కోట్లకి పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. 14 కోట్లకి పైకి నెట్ ను వసూలు చేసింది. చాలా గ్యాప్ తరువాత ఆదిసాయికుమార్ సాధించిన హిట్ సినిమాగా ఇది నిలిచింది.

అలాంటి ఈ సినిమా ఓటీటీకి ఎప్పుడు వస్తుందా అని చాలా మంది వెయిట్ చేస్తున్నారు. థియేటర్స్ వైపు నుంచి కన్నా ఓటీటీ వైపు నుంచి ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ వస్తుందనే అభిప్రాయాలు మొదటి నుంచి వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమా, ఈ రోజునే 'ఆహా' ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి వచ్చేసింది. ఆది సాయికుమార్ తో పాటు అర్చన అయ్యర్ .. శ్వాసిక .. మధునందన్ .. రవివర్మ .. రామరాజు .. సిజూ తదితరులు కీలకమైన పాత్రలను పోషించారు.కథ విషయానికి వస్తే .. 'శంబాల' అనే ఒక మారుమూల పల్లెలో ఒక 'ఉల్క' పడుతుంది. అప్పటి నుంచి ఆ ఊరిలో అనూహ్యమైన సంఘటనలు చోటుచేసుకుంటూ ఉంటాయి. ఆ ఉల్కను అందరూ కూడా 'బండభూతం' అని పిలుస్తుంటారు. అక్కడి మూఢనమ్మకాలను తరిమికొట్టడం కోసం విక్రమ్ వస్తాడు. ఆ ఊళ్లో అతనికి ఎలాంటి అనుభవాలు ఎదురవుతాయి? జరుగుతున్న సంఘటనలకు కారకులు ఎవరు? అనేది కథ.



# పవన్ కల్యాణ్ తో సినిమా చేయాలనే కోరిక :అనిల్



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కిన 'మన శంకర వరప్రసాద్ గారు' ఘన విజయం సాధించిన తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి జోష్‌లో ఉన్నారు. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ నేపథ్యంలో మీడియాతో ముచ్చటించిన అనిల్... ఆసక్తికర విషయాలు వెల్లడించారు.ఈ సినిమా కోసం చిరంజీవి చేసిన ఫొటో షూట్ చూసి తానే స్టన్ అయ్యానని అనిల్ చెప్పారు. ఆ లుక్ సినిమా మొత్తం కొనసాగాలని భావించానని, చిరంజీవి కూడా అదే విధంగా సహకరించారని తెలిపారు. చిరంజీవిని ఈ లుక్‌లో చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారని అన్నారు. పవన్ కల్యాణ్ తో సినిమా చేయడంపై ఆయన స్పందిస్తూ... ఇప్పటి వరకు తాను పవన్ కల్యాణ్ ను కలవలేదని చెప్పారు. డిప్యూటీ సీఎంగా ఆయన ఎంతో బిజీగా ఉన్నారని... ఆయనకు ఎన్నో పనులు ఉంటాయని అన్నారు. ప్రస్తుతం ఆయన రెగ్యులర్ గా సినిమాలు చేయడం లేదని చెప్పారు. ఆయనతో సినిమా చేయాలనే ఉత్సాహం తనకు ఉందని... ఒకవేళ తమ కాంబినేషన్ కుదిరితే సంతోషమేనని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూద్దామని అన్నారు. తన తర్వాతి సినిమా కూడా 200 శాతం ఎంటర్‌టైనర్ అని అనిల్ స్పష్టం చేశారు. తాను ప్రయోగాలకంటే ప్రేక్షకులు కోరుకునే వినోదానికి, కొత్త కథలకే ప్రాధాన్యం ఇస్తానన్నారు. జూన్‌జులైలో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళు తుందని చెప్పారు. వచ్చే సంక్రాంతికి మరో సినిమా కూడా ప్లాన్‌లో ఉందని, ఆ తర్వాత పూర్తిగా భిన్నమైన జానర్‌లో సినిమా చేస్తానని వెల్లడించారు.

# పైలట్, ఏఐ నిపుణుడిగా మారేందుకు సిద్ధమైన నటుడు ప్రసన్న



విలక్షణ నటనతో తమిళ చిత్రసీమలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రసన్న (నటి స్నేహ భర్త), ఇప్పుడు తన చిరకాల కలలను నిజం చేసుకునే పనిలో పడ్డారు. నటనను కొనసాగిస్తూనే కమర్షియల్ పైలట్‌గా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నిపుణుడిగా మారేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కొత్త ప్రయాణానికి తనకు ప్రముఖ నటుడు అజిత్ కుమార్ స్ఫూర్తి అని ఆయన వెల్లడించారు.ఓ ఇంటర్వ్యూలో ప్రసన్న మాట్లాడుతూ, "ఈ ఏడాది నాకు చాలా ప్రత్యేకమైనది. ఎప్పటినుంచో నా బకెట్ లిస్ట్‌లో ఉన్న రెండు కోరికలను ఇప్పుడు బయటకు తీసి, వాటిని నిజం చేసుకుంటున్నాను" అని తెలిపారు. పాఠశాల రోజుల్లోనే పైలట్ కావాలని కలలు కన్నానని, అయితే నటనను కెరీర్‌గా ఎంచుకున్న తర్వాత ఆ కోరికను పక్కన పెట్టేశానని చెప్పారు. "వచ్చే ఏడాది ఇదే సమయానికి నేను ఫ్లైట్ స్కూల్ పాఠాలు పూర్తి చేసి, కమర్షియల్ పైలట్ లైసెన్స్ కూడా సాధిస్తానని నమ్ముతున్నాను" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ నిర్ణయానికి అజితే కారణమని ప్రసన్న స్పష్టం చేశారు. "'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలో అజిత్ సర్‌తో కలిసి పనిచేస్తున్నప్పుడు, మోటార్ రేసింగ్‌పై ఆయనకున్న అభిరుచి, పట్టుదల నన్ను ఎంతగానో కదిలించాయి. నటనలో బిజీగా ఉన్నప్పటికీ, మన అభిరుచికి కూడా సమయం కేటాయించవచ్చని ఆయన్ను చూసే తెలుసుకున్నాను. ఆ స్ఫూర్తితోనే నేను కూడా నా కలలను సాకారం చేసుకునేందుకు కృషి చేస్తున్నాను" అని వివరించారు.ఇక ఏఐ నిపుణుడిగా మారాలనే తన రెండవ లక్ష్యం గురించి మాట్లాడుతూ, కోవిడ్ సమయం నుంచి నటనకు మించి ఏదైనా నేర్చుకోవాలనే ఆసక్తి పెరిగిందన్నారు. "నా స్నేహితుడు సుకుమార్ నడుపుతున్న ఆన్‌లైన్ ఇన్‌స్టిట్యూట్‌లో గత నెలన్నరగా క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐలో శిక్షణ తీసుకుంటున్నాను. అమెజాన్‌కు చెందిన ఏడబ్ల్యూఎస్, ఆ తర్వాత అజూర్ సర్టిఫికేషన్ కూడా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాను" అని ప్రసన్న తన భవిష్యత్ ప్రణాళికలను పంచుకున్నారు.

# రెహమాన్ వద్దకి పెద్ది ఫస్ట్ హాఫ్..!



రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా రూపొందుతోంది అనేందుకు సాక్ష్యంగా ఇప్పటికే విడుదలైన పాట, టీజర్ నిలిచాయి. రామ్ చరణ్ గత చిత్రం ఫలితం ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశ పరిచింది. అందుకే పెద్ది విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్నారు. అంతే కాకుండా పెద్ది సినిమా విడుదల విషయంలోనూ మేకర్స్ గట్టి పట్టుదలతో ఉన్నారు అనేది టాక్. సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చిందని తాజాగా సినిమా మొదటి సగం యొక్క ఎడిటింగ్ వర్షన్ సైతం పూర్తి చేసినట్లుగా తెలుస్తోంది. ఫస్ట్ హాఫ్ ఎడిటింగ్ పూర్తి చేసి సంతృప్తి చెందిన తర్వాతే దర్శకుడు బుచ్చిబాబు సెకండ్ హాఫ్ యొక్క ఎడిటింగ్ వర్క్ ను మొదలు పెట్టించాడని ఆయన సన్నిహితులు, యూనిట్ సభ్యులు చెబుతున్నారు.బుచ్చిబాబు గత చిత్రం ఉప్పెన భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. పైగా సుకుమార్ శిష్యుడు కావడంతో బుచ్చి బాబు మేకింగ్ పై మెగా ఫ్యాన్స్ చాలా నమ్మకంగా ఉన్నారు .అందుకు తగ్గట్లుగానే సినిమా ఉంటుంది అని మేకర్స్ బలంగా చెబుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్న విషయం తెల్సిందే. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాలను చాలా అందించిన రెహమాన్ సంగీతం కచ్చితంగా పెద్దికి సైతం ప్లస్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. అన్నట్లుగానే సినిమా నుంచి వచ్చిన చికిరి చికిరి సాంగ్ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఈమధ్య కాలంలో ఆ స్థాయి విజయాన్ని, వ్యూస్ ను దక్కించుకున్న పాట మరేది లేదు అంటూ సోషల్ మీడియాలో అభిమానులు, అన్ని వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు.

సినిమా మొదటి సగం ఎడిటింగ్ సైతం పూర్తి చేసిన బుచ్చిబాబు ఇటీవలే ఆ భాగంను రెహమాన్ కి పంపించాడని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను రెహమాన్ ప్రారంభించబోతున్నాడు అంటూ యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. రెహమాన్ కాస్త స్లోగా వర్క్ చేస్తాడని, ఆయన నుంచి బెస్ట్ ఔట్ పుట్ రాబట్టుకోవాలి అంటే కాస్త ఎక్కువ సమయం ఆయనకు ఇవ్వాలి అంటారు. అందుకే బుచ్చిబాబు మొదటి హాఫ్ ఎడిటింగ్ సైతం పూర్తి చేసి ముందే ఇవ్వడం వల్ల విడుదల సమయం వరకు రెహమాన్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అతి త్వరలోనే సెకండ్ హాఫ్ సైతం ఫైనల్ ఎడిట్ చేసి ఇస్తే రెహమాన్ దానికి సైతం తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి సినిమా షూటింగ్ కాస్త స్లో అయినప్పటికీ చివరి దశ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ విషయంలో మాత్రం రాజీ లేకుండా చాలా స్పీడ్‌గా నడుస్తున్నట్లుగా తాజా పరిస్థితులు చూస్తే అర్థం అవుతుంది.